ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.06.2026 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. యునైటెడ్ నేషన్స్ వేదిక పై పాకిస్థాన్ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడాన్ని మన దేశం తీవ్రంగా విమర్శించింది.
2. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్తితి నేపథ్యంలో భారతీయులు ఇరాన్ కి ప్రయాణించే విషయమై భారత రాయబార కార్యాలయం సవరించిన మార్గదర్శకాలు జారీ చేసింది.
3. పాస్పోర్ట్ సేవా కార్యక్రమం 2.0 ద్వారా భౌగోళిక ప్రయాణాల్లో వెసులుబాటు పెంచామని విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్ చెప్పారు.
4. పశ్చిమ బెంగాల్ లో నిర్మాణంలో ఉన్న గోడౌన్ కూలిపోయిన సంఘటనలో సహాయ రక్షణ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

--------------------------------

**United Nations forum**

యునైటెడ్ నేషన్స్ వేదికపై పాకిస్తాన్ కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తడం పట్ల మన దేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇస్లామాబాద్ ఈ వేదికను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఆరోపించడంతో పాటు, సహ-అధ్యక్ష పదవికి తగినట్లుగా నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా, తన స్థానాన్ని దుర్వినియోగం చేస్తోందని తీవ్రంగా దుయ్యబట్టింది. న్యూయార్క్‌లోని ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పి. హరీష్, పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి అసిమ్ ఇఫ్తిఖార్ అహ్మద్ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ జోక్యంపై స్పందించిన హరీష్, సహ-అధ్యక్షుడి ప్రవర్తనను విమర్శించడమే కాకుండా, జమ్మూ కాశ్మీర్ అంశంపై భారతదేశం యొక్క సుదీర్ఘకాల వైఖరిని మరోసారి స్పష్టం చేశారు.

**S/B P HARISH**

**NSD**

--------------------------

**Indian Embassy**

ఇరాన్‌లో భద్రతా పరిస్థితి మెరుగుపడుతున్న నేపథ్యంలో, అక్కడ ఉన్న భారతీయ పౌరుల కోసం టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) సవరించిన మార్గదర్శకాలను జారీ చేసింది. ఇటీవల చోటుచేసుకున్న సానుకూల పరిణామాలు, అలాగే మొత్తం పరిస్థితిలో వచ్చిన మార్పుల దృష్ట్యా, ఇరాన్ ప్రయాణాల గురించి ఆలోచించాలని భారతీయ పౌరులకు ఎంబసీ సూచించింది. అయితే, తదుపరి నోటీసు వచ్చే వరకు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలన్నింటినీ నివారించాలని భారత పౌరులకు సలహా ఇచ్చారు. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు, అలాగే అనివార్య కారణాల వల్ల ఇరాన్‌కు ప్రయాణించవలసి వచ్చిన వారు కూడా అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని నిరంతరం స్థానిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని ఎంబసీ పేర్కొంది. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయ పౌరులందరూ, అలాగే కొత్తగా ఆ దేశానికి చేరుకుంటున్న వారు వీలైనంత త్వరగా తమ వివరాలను రాయబార కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఎంబసీ మరింతగా సూచించింది.

**NSD**

---------------------------

**PIYUSH GOYAL**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య ప్రతినిధి అంబాసిడర్ జేమీసన్ గ్రీర్ ఆయన బృందంతో వరుస సమావేశాలను ముగించారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో గోయల్ మాట్లాడుతూ, ప్రస్తుతం భారత్-అమెరికాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చల పురోగతిని తాము సమీక్షించామని, అలాగే ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలను అన్వేషించామని పేర్కొన్నారు. చర్చలను నిర్మాణాత్మకంగా, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు తీసుకెళ్లడంలో అంబాసిడర్ గ్రీర్ నాయకత్వాన్ని ఇరు బృందాల నిరంతర కృషినీ ఆయన అభినందించారు.

**NSD**

---------------------------

**JAI SHANKAR**

సవాలుతో కూడిన ప్రపంచ పరిస్థితుల మధ్య భారత్-దక్షిణ కొరియా బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవడం చాలా ప్రాముఖ్యమైనదని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు చెప్పారు. సమాన విలువలు, పరస్పర నమ్మకం ఉన్న దేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సియోల్‌లో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యున్‌తో జరిగిన సమావేశంలో ఆయన తన ప్రారంభ ఉపన్యాసం చేస్తూ, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా నమ్మకమైన భాగస్వామ్య దేశాల మధ్య సహకారం మునుపెన్నడూ లేనంత అత్యంత కీలకమని స్పష్టం చేశారు.

**S/B – JAISHANKAR**

**NSD**

---------------------------

**REV SHAH-RANI DURGAVATI**

ఈరోజు రాణి దుర్గావతి బలిదాన దినోత్సవం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్భంగా ఆమెకు ఘన నివాళులర్పించారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో హోంమంత్రి మాట్లాడుతూ, సార్వభౌమాధికారం  సాంస్కృతిక వారసత్వాన్ని రక్షించడం కోసం మొఘల్ దురాక్రమణదారులపై వీరోచిత పోరాటంలో తన ప్రాణాలను అర్పించిన రాణి దుర్గావతి ఒక పరాక్రమవంతురాలైన రాణి అని, అలాగే ఆమె స్త్రీ శక్తికి ప్రతీక అని అభివర్ణించారు. రాణి దుర్గావతి సుపరిపాలనకు, సేవా నిరతికి ఎప్పటికీ శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తారని శ్రీ అమిత్ షా పేర్కొన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పందిస్తూ, రాణి దుర్గావతి తన మాతృభూమిని, సంస్కృతిని రక్షించడంలో అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శించారని కొనియాడారు. రాణి దుర్గావతి చేసిన అత్యున్నత త్యాగం భారతీయ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని, ఇది రాబోయే తరాలలో దేశభక్తిని, కర్తవ్య దీక్షను, నిస్వార్థాన్ని త్యాగ నిరతిని నిరంతరం ప్రేరేపిస్తూనే ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు.

**NSD**

---------------------------

**MEA-PASSPORT SEVA DIVAS**

ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాలు (RPOs) విదేశాల్లోని రాయబార కార్యాలయాలు కలిసి 2025లో భారతీయ పౌరులకు 1.5 కోట్ల పాస్‌పోర్ట్‌లు, వాటికి సంబంధించిన సేవలను అందించాయి. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 545 పిఎస్‌కె (PSK) పిఓపిఎస్‌కె (POPSK) కేంద్రాలు అందుబాటులోకి రావడంతో వీటి సంఖ్యలో భారీ వృద్ధి నమోదయిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలిపారు. గత ఏడాది పది కొత్త పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలను (POPSKs) ప్రారంభించామని, ఈ ఏడాది కూడా మరో పది కేంద్రాలను తెరవనున్నట్లు పేర్కొన్నారు. మరింత సురక్షితంగా ఉండే చిప్ ఆధారిత పాస్‌పోర్ట్‌లను అందుబాటులోకి తెచ్చి ఇప్పటివరకు సుమారు 1.47 కోట్ల చిప్ ఆధారిత పాస్‌పోర్ట్‌లను పంపిణీ చేశారు. దేశ జనాభాలో కేవలం పది శాతం మందికి మాత్రమే పాస్‌పోర్ట్‌లు ఉన్నందున, పాస్‌పోర్ట్ సేవలను మరింత సులభంగా, అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఇరవై ఏడు దేశాలు భారతీయులకు వీసా రహిత ప్రయాణాన్ని అనుమతిస్తుండగా, 47 దేశాలు 'వీసా ఆన్ అరైవల్' సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. మొత్తం అరవై ఆరు దేశాలు భారతీయులకు ఈ-వీసా (e-visa) వసతిని అందిస్తున్నాయి. పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం 2.0 అమలు, చిప్ ఆధారిత ఈ-పాస్‌పోర్ట్‌ల పరిచయం, కొత్త పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల ఏర్పాటుతో పాటు రికార్డు స్థాయిలో పాస్‌పోర్ట్‌ల జారీ వంటివన్నీ ప్రయాణాలను సులభతరం చేస్తున్నాయని, అంతర్జాతీయ అవకాశాలను విస్తృతం చేస్తూ పౌరులను బలోపేతం చేస్తున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఈరోజు తెలిపారు. 14వ పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ఆయన దేశ విదేశాల్లోని పాస్‌పోర్ట్ అధికారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. 'సురక్షిత పాస్‌పోర్ట్, సుగమ సేవ, సశక్త నాగరిక్' అనే నినాదంతో పాస్‌పోర్ట్ సేవల వితరణను మరింత వేగంగా, పారదర్శకంగా సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డాక్టర్ జైశంకర్ పునరుద్ఘాటించారు.

**NSD**

---------------------------

**SHAH-NCB**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం న్యూఢిల్లీలో నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ (NCORD) 10వ అత్యున్నత స్థాయి (అపెక్స్-లెవెల్) సమావేశానికి అధ్యక్షత వహించనున్నారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, డ్రగ్స్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాలను సమీక్షించడానికి, మరింత బలోపేతం చేయడానికి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (NCB) ఈ సమావేశాన్ని నిర్వహిస్తోందని, ఇందులో కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ చట్ట అమలు సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**NEW WB - GODOWN COLLAPSED**

కోల్‌కతాలోని తారాతలా ప్రాంతంలో ఈరోజు నిర్మాణంలో ఉన్న ఒక గోదాము పైకప్పు కుప్పకూలిన ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతుండగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ ప్రమాదంపై కోల్‌కతా మునిసిపల్ కార్పొరేషన్ (KMC) ఒక నివేదికను సిద్ధం చేస్తుందని సువేందు అధికారి మీడియాకు తెలిపారు. తారాతలా ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను రేపు అసెంబ్లీలో సమర్పిస్తామని ఆయన చెప్పారు. ప్రస్తుతం కోల్‌కతాలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి.

ఘటనా స్థలంలో సహాయక రెస్క్యూ చర్యల కోసం ఆర్మీ, ఎన్‌డిఆర్‌ఎఫ్ (NDRF), పోలీసులు, అలాగే అగ్నిమాపక అత్యవసర సేవల సిబ్బంది చేతులు కలిపారు. ప్రమాదం జరిగిన ప్రాథమిక దశలో స్థానికులను భాగస్వామ్యం చేస్తూ అగ్నిమాపక సిబ్బంది, ఎన్‌డిఆర్‌ఎఫ్ సభ్యులు చేసిన కృషినీ ముఖ్యమంత్రి అభినందించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారితో

రెస్క్యూ టీమ్ సంప్రదింపులు జరిపిందని, వారికి నీరు ఆక్సిజన్‌ను అందించామని అధికారులు తెలిపారు.

**NSD**

**---------------------------**

**DAY IMD- WEATHER**

భారత వాతావరణ శాఖ (IMD) ఈరోజు కొంకణ్ గోవా ప్రాంతాలలో భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. రాబోయే రెండు రోజుల పాటు తీరప్రాంత కర్ణాటక, మధ్య మహారాష్ట్రలలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 29వ తేదీ వరకు అస్సాం, మేఘాలయ, అంతర్గత కర్ణాటక, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ సిక్కిం రాష్ట్రాలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

**NSD**

**---------------------------**

**FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచ కప్ 2026లో, అమెరికాలోని హ్యూస్టన్‌లో జరిగిన గ్రూప్-కె (Group K) మ్యాచ్‌లో ఉజ్బెకిస్తాన్‌పై ఐదు సున్నా (5-0) గోల్స్ తేడాతో పోర్చుగల్ ఘన విజయం సాధించింది. 41 ఏళ్ల క్రిస్టియానో రొనాల్డో రెండు గోల్స్ చేసి, పోర్చుగల్ 5-0తో ఉజ్బెకిస్తాన్‌ను చిత్తు చేయడంలో కీలక పాత్ర పోషించారు.

**NSD**

**---------------------------**

India has strongly objected to Pakistan raising the Kashmir issue at a United Nations forum, accusing Islamabad of politicising the platform and also slammed it for misusing its position as co-chair instead of being unbiased as behooves the position. The remarks were made by India's Permanent Representative to the UN in New York, P Harish, in response to comments by Pakistan's Permanent Representative, Asim Iftikhar Ahmad. Responding to Pakistan's intervention, Mr. Harish criticised the conduct of

the co-chair and reiterated India's long-standing position on Jammu and Kashmir.

**[S/B P HARISH -18 SECS]**

The Indian Embassy in Tehran has issued a revised advisory for Indian nationals in view of the improving security situation in the country. In the light of recent positive developments and improvement in the overall situation, the Embassy advised Indian nationals to contemplate about travelling to Iran. *Indian nationals are advised to continue to avoid all non-essential travel to Iran until further notice. The Embassy said, Indian citizens currently residing in Iran, as well as those required to travel to Iran for unavoidable reasons, are advised to exercise a high degree of caution, remain vigilant and maintain constant situational awareness.*

<><><>

Union Commerce and Industry Minister Piyush Goyal has concluded a series of meetings with US trade representative Ambassador Jamieson Greer and his delegation this morning. In a social media post, Mr Goyal said they reviewed the progress of the ongoing India-U.S. trade discussions and explored avenues to further deepen economic partnership between both the countries. He also appreciated Ambassador Greer’s leadership and the sustained efforts of both teams in advancing the discussions in a constructive and forward-looking manner.

<><><>

External Affairs Minister Dr S Jaishankar today highlighted the importance of deepening India-South Korea ties amid a challenging global environment saying that countries with shared values and mutual trust need to work together more closely. In his opening remarks during the meeting with South Korean Foreign Minister Cho Hyun in Seoul, he stressed that the current international situation makes cooperation among trusted partners more important than ever.

**MEA-PASSPORT SEVA DIVAS:** Regional Passport Offices, RPOs and Missions abroad delivered 1.5 crore passports and related services to Indian nationals in 2025. An official in the External Affairs Ministry informed that there has been a huge increase in PSKs and POPSKs, with 545 such Kendras across the country. The MEA official said ten Post Office Passport Seva Kendras, POPSKs were opened last year, and ten POPSKs will be opened this year as well. Another very important development has been

the roll out of chip enabled passport, which is stronger and more secure. Around 1.47 crore chip enabled passports have been delivered so far. The MEA official also said that the quality of infrastructure and service at PSKs and POPSKs are being upgraded. Efforts have been made to meet the needs of mothers, and elderly children. Every effort is being made to make passport services more accessible and simple, as only ten percent of the Indian population have Passports. Twenty seven nations currently allow visa free travel to Indians and 47 nations offer Visa on Arrival facility. A total of sixty six countries offer e visa facilities to Indians. External Affairs Minister Dr S Jaishankar today said that the rollout of Passport Seva Programme 2.0, introduction of chip-enabled e-Passports, opening of new Passport Seva Kendras and Post Office Passport Seva Kendras, and record levels of passport issuance are enhancing ease of travel, expanding access to global opportunities, and empowering citizens. In a social media post, the Minister extended greetings to all Passport Authorities in India and abroad on the occasion of the 14th Passport Seva Divas. Dr Jaishankar also reaffirmed the Government’s commitment to keep making passport services delivery faster, more transparent and accessible, guided by the vision of ‘Surakshit Passport, Sugam Seva, Sashakt Nagrik’.

**NEW WB - GODOWN COLLAPSED:** After a devastating roof collapse of an under construction godown in which rescue operation is underway at Taratala area of Kolkata today in which 3 people have died West Bengal Chief Minister Suvendu Adhikari visited the spot and inspected the site. Suvendu Adhikari informed the media a report would be prepared by the Kolkata Municipal Corporation KMC for the incident. He said a detailed information would be provided involving the Taratala accident tomorrow in the Assembly. The session of the assembly is underway in Kolkata. Army, NDRF, police, personnel of Fire and Emergency Services have joined hands for the relief and rescue operations. Contact has been established with the trapped people inside the debris and water and oxygen have been provided by the rescue team. Efforts are underway to rescue them.

**SHAH-NCB:** Union Home Minister Amit Shah, will chair the 10th Apex-Level Meeting of the Narco-Coordination Centre (NCORD) in New Delhi on Friday. The Ministry of Home Affairs said that the meeting being organised by the Narcotics Control Bureau (NCB) will bring together representatives

of Central Ministries, State Governments and drug law enforcement agencies to review and strengthen efforts to combat drug trafficking and drug abuse across the country.

**REV SHAH-RANI DURGAVATI:** Union Home Minister Amit Shah and Defence Minister Rajnath Singh today paid tribute to Rani Durgavati on her martyrdom day. In a social media post, the Minister described Rani Durgavati as a valiant queen and symbol of feminine power who sacrificed her life in a heroic struggle against Mughal invaders to protect sovereignty and cultural heritage. Mr Shah added, Rani Durgavati remains an eternal inspiration for good governance and service. In a social media post, Defence Minister Rajnath Singh said that Rani Durgavati displayed unparalleled courage and bravery in defending her motherland and culture. He noted that the supreme sacrifice of Rani Durgavati is a glorious chapter in Indian history that will continue to inspire future generations with patriotism, a sense of duty, selflessness, and the spirit of sacrifice.

**DAY IMD- WEATHER:** The India Meteorological Department (IMD) has issued a red alert for heavy to very heavy rainfall over Konkan and Goa today. Similar weather conditions are expected to prevail over Coastal Karnataka and Madhya Maharashtra during the next two days. The weather agency has forecast heavy rainfall over Assam, Meghalaya, Interior Karnataka, Odisha, Telangana, and West Bengal and Sikkim till the 29th of this month. The Met Department has also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Delhi, Haryana, Chandigarh, Punjab, Himachal Pradesh, Uttarakhand, Jammu and Kashmir, Ladakh till Saturday. Similar conditions are expected to prevail over Andaman and Nicobar Islands, Andhra Pradesh, Bihar, Gujarat, Jharkhand, Kerala, Mahe, Lakshadweep, Madhya Pradesh, Maharashtra, Odisha, and West Uttar Pradesh till Saturday. It added that Karnataka, Rajasthan, Chhattisgarh, Tamil Nadu, Puducherry, Karaikal, Telangana, and parts of the North-Eastern region are also likely to experience thunderstorms accompanied by lightning and gusty winds till Saturday.

In the **FIFA World Cup** 2026, Portugal crushed Uzbekistan by five goals to nil in the Group K, at Houston in United States. The 41-year-old

Cristiano Ronaldo scored two goals to help Portugal roll to a 5-0 win over Uzbekistan.